RNI NO: APTEL/26/A3560

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 123, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8 వెల రూ. 2 శనివారం -13 - సెప్టెంబర్ - 2026

Published From :Kurnool circulated by YSR Kadapa I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana



2లో

## అధికార పిరమిడ్‌ను బద్దలుకొట్టాలి.. ప్రపంచ పాలనలో ‘గ్లోబల్ సౌత్’ వాటా పెరగాలి: బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ

న్యూఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సును లాంఛనంగా ప్రారంభించిన ప్రధాని మోదీ

ప్రపంచ పాలనలో గ్లోబల్ సౌత్ దేశాలకు కీలక పాత్ర దక్కాలని స్పష్టీకరణ

అధికారాల పిరమిడ్‌ను భాగస్వామ్య వేదికగా మార్చాలని పిలుపు

బ్రిక్స్ సంస్కరణల కోసం మూడు స్తంభాలతో రోడ్‌మ్యాప్ ప్రతిపాదన

ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళతామని, ఎవరికీ వ్యతిరేకం కాదని ఉద్ఘాటన

## అరుదైన నాణెం.. వేలంలో కోట్లు పలికిన 130 ఏళ్ల నాటి నాణెం



2లో

1894-ఎస్ బార్బర్ డైమ్ వేలంలో రూ.10 కోట్లకు పైగా ధర

24 నాణేలను మాత్రమే ముద్రించిన శాన్ ఫ్రాన్సిస్కో మింట్

ప్రస్తుతం మనుగడలో 9 నాణేలు

36 ఏళ్ల తర్వాత మార్కెట్లోకి



2లో

## గురువాయూరప్పను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

- వేకువజామున పవిత్ర నిర్మాల్య సేవ
- తైలాభిషేకం, వాకచార్థు, శంఖాభిషేకం సేవల్లో పాల్గొన్న
- ఉప ముఖ్యమంత్రి

కేరళం : రాష్ట్రం, త్రిస్సూర్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయూర్ శ్రీ బాలకృష్ణుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయంలో



2లో

## ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం.. పేదల ఖర్చు తగ్గిస్తాం

- ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే నెం.1 స్థానం దక్కింది
- 500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి
- విజయవాడలో భారీ వర్షం.. రహదారులు జలమయం
- రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం: జేపీ నడ్డా

# అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సాయం..

### చంద్రబాబు పాలనలో ఏపీ సురక్షితంగా ఉంటుంది: నడ్డా

- ★ చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించిన నడ్డా
- ★ సంజీవని పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని వెల్లడి
- ★ విజన్, నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబని ప్రశంస




అమరావతి: విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ... మిగతా 2 లో



2లో

## ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది?.. డీఎస్సీపై ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్

మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్

ఏడు దశల తనిఖీ అంటున్నా అక్రమాలు ఎలా జరిగాయని విమర్శ

నకిలీ ఖోఖో సర్టిఫికెట్లు, జరగని క్రీడాపోటీల అంశాలను ప్రస్తావించిన వైనం

నియామక ప్రక్రియపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్

### బ్రిక్స్ సదస్సు: జిన్‌పింగ్‌కు రామేశ్వరం ఆలయ

# విశిష్టతను వివరించిన మోదీ

### ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రారంభం

- ప్రపంచ నేతలకు స్వాగతం పలికే వేదికపై రామేశ్వరం ఆలయ చిత్రం
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆలయ ప్రాముఖ్యతను వివరించిన ప్రధాని మోదీ
- మానవతే ప్రథమం స్ఫూర్తితో భారత్ అధ్యక్షత వహిస్తోందని వెల్లడి
- బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అందరినీ కలుపుకొని పోవాలని మోదీ పిలుపు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన మిగతా 2 లో

# ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా

### దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు

: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు

ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు

బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు

పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది

అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి మిగతా 2 లో

### దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

### గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి

- మండపాల నిర్వాహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన
- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



హైదరాబాద్: వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మిగతా 2 లో



2లో

## బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం.. కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

- మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు
- వెంటనే రావాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం
- కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం
- సురేఖతో నేరుగా మాట్లాడిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

## బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?: కేటీఆర్



2లో

- బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన
- కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి
- మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న
- తెలంగాణ పోలీసులు నిందితులను కాపాడుతున్నారా? అని నిలదీత
- మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో రాజకీయ దుమారం

## కర్నూలు జీజీహెచ్‌లో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం

### పేదలకు అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు



కర్నూలు, సెప్టెంబర్ 12: (మహి న్యూస్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ విభాగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పీఎం-అభిమ్ పథకం కింద నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ విభాగం ద్వారా కర్నూలు జిల్లా ప్రజలకు అత్యవసర, అత్యాధునిక వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలోనే మెరుగైన క్రిటికల్ కేర్ సేవలు అందనున్నాయి. కర్నూలు జీజీహెచ్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ ఇంద్రాణి తదితరులు వీక్షించారు.





## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేశ విగ్రహాలనే వినియోగించాలి

### 13న ఉచితంగా 3 వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 12:- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ), జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం (13-09-2026) ఉచితంగా 3,000 మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ భవనం సమీపంలోని రెవెన్యూ క్లినిక్ వద్ద ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి 10.30 గంటల వరకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా ఉచిత మట్టి గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించకుండా, పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించని సహజ మట్టితో తయారు చేసిన గణేశ విగ్రహాలను ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా జలవనరులు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. "మట్టి వినాయకుడు - పర్యావరణానికి మేలు" అనే సందేశంతో పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు, భక్తులతో పాటు జిల్లా అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా పంపిణీ చేసే మట్టి గణేశ విగ్రహాలను స్వీకరించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె/నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 12 : బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి ఆధునిక వైద్య పరికరాలను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.1.25 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీ (ఐపీహెచ్ఎల్)తో పాటు, అదానీ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.1.57 కోట్లతో సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి రోడ్లు ఌ భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు వైద్య పరీక్షలు, చికిత్సల కోసం జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐపీహెచ్ఎల్ అందుబాటులోకి రావడంతో వివిధ రకాల వైద్య పరీక్షలను మరింత సమర్థవంతంగా నిర్వహించే అవకాశం కలుగుతుందని, అత్యాధునిక వైద్య పరికరాల వినియోగంతో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్స మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చేందుకు అదానీ ఫౌండేషన్ చైర్మన్‌కు రూ.3 కోట్ల సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని తాను రాసిన లేఖకు స్పందిస్తూ మొదటి విడతగా రూ.1.57 కోట్ల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను అందించారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య పరికరాల ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య పరీక్షలు, మెరుగైన చికిత్స అందించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను పెంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. మా విజ్ఞప్తికి వెంటనే స్పందించి జూ= నిధులు మంజూరు చేసి, విలువైన వైద్య పరికరాలను అందించిన అదానీ గ్రూప్ ఫౌండేషన్ చైర్మన్‌కు, సంస్థ ప్రతినిధులకు వైద్యులు, బనగానపల్లె నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేసే వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమాదేవి, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కొలనుభారతి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

### భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దశలవారీగా అభివృద్ధి: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



నంద్యాల జిల్లా/ నందికొట్కూరు మహి న్యూస్, సెప్టెంబర్ 12: నల్లమల అటవీ ప్రాంతంలో కొలువుదీరిన కొలనుభారతి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నందికొట్కూరు శాసనసభ్యుడు గిత్తా జయసూర్య తెలిపారు. శ్రీశైల దేవస్థానం దత్తత తీసుకున్న కొలనుభారతి క్షేత్రంలో శనివారం ఆయన ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆలయ అభివృద్ధికి అవసరమైన వనరులు, ఆలయ ఆదాయం పెంపు, దాతల సహకారం, భక్తులకు మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. శ్రీశైల దేవస్థానం కొలనుభారతి ఆలయాన్ని దత్తత తీసుకోవడంతో క్షేత్రానికి మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయంలో కైంకర్యాలు సక్రమంగా, సజావుగా జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అటవీ ప్రాంతంలో ఆలయం ఉన్నందున అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని దేవస్థానం అధికారులకు సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు విద్యుద్దీకరణకు సహకరించాలని అటవీశాఖ అధికారులను కోరారు. సరస్వతీ అమ్మవారి ఆలయంలో వేదపండితులతో వైదిక పద్ధతిలో కైంకర్యాలు నిర్వహించడం తన చిరకాల వాంఛ అని గిత్తా జయసూర్య తెలిపారు. ఆలయానికి నిత్యం వచ్చే భక్తుల సంఖ్యను నమోదు చేయాలని, కొలనుభారతి ఆలయం అందరిదని, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. భవిష్యత్తులో దశలవారీగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. వేదపండితులు, అర్చకుల కోసం ఆలయ ప్రాంగణంలో శాశ్వతంగా రెండు గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.




### భక్తులకు మరిన్ని సౌకర్యాలు

శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయంలో సమయపాలన అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఆలయ శుద్ధి కార్యక్రమాలు ప్రారంభించి, నిర్ణీత సమయాల్లో ఆలయ సేవలను నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. భక్తులకు ఉచిత దర్శనం కల్పిస్తున్నామని, ఆర్జిత సేవలకు నామమాత్రపు రుసుము మాత్రమే వసూలు చేస్తున్నామని చెప్పారు. భక్తుల కోసం రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, అక్షరాభ్యాస మండపాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుద్దీకరణను మెరుగుపరుస్తామని చెప్పారు. సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు విధుల సమయంలో సంప్రదాయ వస్త్రాలు ధరించాలని సూచించారు. ప్రతిరోజూ ఉద్యోగుల హాజరును పర్యవేక్షిస్తామని, వారంలో రెండు రోజులు దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. క్షేత్రానికి వచ్చే ప్రముఖుల అభిప్రాయాలను ప్రత్యేక రిజిస్టరులో నమోదు చేసి వారి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. భక్తులు సమర్పించే కానుకలను క్రమం తప్పకుండా ఆలయ ఖాతాలో జమ చేస్తున్నామని, అసంపూర్తిగా ఉన్న ఆలయ మండప పనులను కేంద్ర ప్రభుత్వ నిధులతో పూర్తి చేస్తామని తెలిపారు. శివపురం గ్రామం సమీపంలో ముఖద్వారం నిర్మాణానికి చర్యలు చేపడతామని, అమ్మవారి ఆలయంలో శాశ్వత క్యూలైన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనుబంధ ఆలయాల్లోనూ శాశ్వత క్యూలైన్లు, శాశ్వత మరుగుదొడ్లు, నీటి నిల్వ ట్యాంకు, మంచినీటి సరఫరా కోసం బోరుబావి ఏర్పాటు వంటి పనులు చేపడతామని ఈఓ వివరించారు. క్షేత్రమంతటా అమ్మవారి దివ్యనామం వినిపించేలా ధ్వని వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ఉత్సవాల సమయంలో అవసరమైన అత్యున్నత నాణ్యత గల ధ్వని వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నింటినీ దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశంలో అజెండా అంశాలుగా ప్రవేశపెట్టి సమగ్రంగా చర్చిస్తామని చెప్పారు. ఆలయ ఖాతాలోని స్థిర నిక్షేపాలు, మిగిలిన నిల్వ ధనం యథాతథంగా ఉన్నాయని, ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలను కూడా శ్రీశైల దేవస్థానమే చెల్లిస్తోందని వెల్లడించారు.

### కొలనుభారతి విశిష్ట క్షేత్రం

సమావేశానికి హాజరైన కాకనూరు స్వామి శ్రీశ్రీశ్రీ శివ యోగేంద్ర సరస్వతీ స్వామి మాట్లాడుతూ కొలనుభారతి అత్యంత విశిష్టమైన క్షేత్రమని అన్నారు. ఇక్కడ సప్తఋషులు తపస్సు చేసినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఒక్కరూ అమ్మవారి సేవకులేనని పేర్కొన్నారు. ఆలయంలో సమయపాలన పాటించాలని, తాత్కాలిక ఏర్పాట్లకు బదులుగా శాశ్వత ప్రాతిపదికన భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆలయానికి కుంభాభిషేకం నిర్వహించడంతో పాటు వైదిక ధర్మం ప్రకారం కైంకర్యాలు జరిపించాలని కోరారు. దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు చిట్టిబొట్ల భరద్వాజశర్మ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. దేవస్థానం దత్తత తీసుకున్న కొద్దికాలంలోనే వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించామని చెప్పారు. శివపురం గ్రామ ప్రజలందరూ కలసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మరో ధర్మకర్తల మండలి సభ్యుడు మేడా మురళీధర్ మాట్లాడుతూ ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు కొలనుభారతి ఆలయాన్ని సందర్శించేలా క్షేత్ర విశిష్టతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అటవీశాఖ అధికారి స్వరూప్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనల మేరకు కొలనుభారతి ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో శ్రీశైల దేవస్థానం అధికారులు, కొత్తపల్లి తహశీల్దార్, మండల అభివృద్ధి అధికారి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఉప ఇంజనీర్, అటవీశాఖ అధికారులు, గ్రామపెద్దలు ఎర్రం చంద్రశేఖర్, లింగస్వామి గౌడ్, స్థానిక ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

### ప్రమాదం జరిగిన తొలి నిమిషాల్లో అందించే సహాయం ఎంతో కీలకం

### ప్రతి ఇంట్లో ప్రథమ చికిత్స పెట్టె తప్పనిసరి

### సెట్కూరు సీఈఓ డాక్టర్ కె. వేణుగోపాల్



కర్నూలు, సెప్టెంబర్ 12: (మహి న్యూస్): "వైద్యుడు దేవుడైతే... ప్రథమ చికిత్స చేసేవాడు దేవుడి దూత" అని సెట్కూరు సీఈఓ డాక్టర్ కె. వేణుగోపాల్ అన్నారు. అంతర్జాతీయ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని పురస్కరించుకుని సెట్కూరు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో దిన్నెదేవరపాడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో శనివారం ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె. వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే అందించే ప్రథమ చికిత్స బాధితుడి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వైద్యులు లేదా అంబులెన్స్ వచ్చేలోపు అందించే చిన్న సహాయం కూడా అమూల్యమైన ప్రాణాన్ని కాపాడగలదన్నారు. ప్రథమ చికిత్స అనేది వైద్యులకు మాత్రమే పరిమితమైన విషయం కాదని, ప్రతి పౌరుడు కనీస ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో సరైన విధంగా స్పందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు.



### ప్రయోగశాలల్లో భద్రతా నియమాలు పాటించాలి

పాఠశాలలు, కళాశాలల్లోని రసాయన శాస్త్ర ప్రయోగశాలల్లో విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. రసాయన పదార్థాలతో ప్రయోగాలు చేసే సమయంలో ఉపాధ్యాయులు, ప్రయోగశాల సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని, రక్షణ కళ్లద్దాలు, చేతి తొడుగులు వంటి భద్రతా పరికరాలను వినియోగించాలని తెలిపారు. యాసిడ్ లేదా ఇతర రసాయన పదార్థాలు చర్మంపై పడితే వెంటనే ప్రభావిత ప్రాంతాన్ని పుష్కలంగా స్వచ్ఛమైన నీటితో కడిగి వైద్య సహాయం పొందాలని సూచించారు. రసాయనాలు కళ్లలో పడినప్పుడు కళ్లను రుద్దకుండా స్వచ్ఛమైన నీటితో కడుగుతూ వెంటనే వైద్య సహాయం పొందాలన్నారు. రసాయనాల వల్ల కాలిన గాయాలు ఏర్పడితే స్వయంగా మందులు, క్రీములు లేదా ఇతర పదార్థాలు పూయకుండా వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. రసాయనాల నుంచి వెలువడే పొగ లేదా వాయువులు పీల్చిన సందర్భంలో బాధితుడిని సురక్షితమైన, గాలి ప్రసరణ ఉన్న ప్రదేశానికి తరలించి అవసరమైన అత్యవసర వైద్య సహాయం అందించాలని సూచించారు.

### తొలి కొన్ని నిమిషాలే కీలకం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు శ్రీనివాసరెడ్డి కీలక ప్రసంగకర్తగా పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన ప్రాథమిక చర్యలను విద్యార్థులకు వివరించారు. ప్రమాదం జరిగిన తొలి కొన్ని నిమిషాలు ఎంతో విలువైనవని, ఆ సమయంలో తీసుకునే సరైన నిర్ణయం బాధితుడి జీవితాన్ని కాపాడగలదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కంగారు పడకుండా ముందుగా పరిస్థితిని అంచనా వేయాలని, బాధితుడికి ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైతే వెంటనే అత్యవసర వైద్య సహాయం కోసం సమాచారం అందించాలని సూచించారు. అధిక రక్తస్రావం జరుగుతున్నప్పుడు శుభ్రమైన గుడ్డ లేదా బ్యాండేజ్‌తో గాయంపై తగిన ఒత్తిడి పెట్టి రక్తస్రావాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించాలని వివరించారు. రక్తస్రావం, కాలిన గాయాలు, రసాయన ప్రమాదాలు, సీపీఆర్ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రదర్శనాత్మక అవగాహన కల్పించారు.

### సీపీఆర్‌పై ప్రాథమిక అవగాహన అవసరం

గుండె ఆగిపోయినట్లు అనిపించే అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్‌పై ప్రాథమిక అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని డాక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. సరైన శిక్షణ పొందిన వ్యక్తులు అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ప్రారంభించడం ద్వారా వైద్య సహాయం అందే వరకు బాధితుడి ప్రాణాలను నిలబెట్టే అవకాశాలను పెంచగలరన్నారు.




### ప్రతి ఇంట్లో ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి

ప్రతి ఇంట్లో, పాఠశాలలో, కార్యాలయంలో, వాహనంలో ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అందులో బ్యాండేజీలు, గాజ్, ప్లాస్టర్లు, యాంటీసెప్టిక్ వంటి అవసరమైన ప్రాథమిక సామగ్రిని ఉంచుకోవాలన్నారు. మందులను మాత్రం వైద్యుల సూచనల మేరకు బాధ్యతగా వినియోగించాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రథమ చికిత్సపై అవగాహన పెంపొందించుకోవాలని, ఆ జ్ఞానాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ఇతరులతో పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సెట్కూరు సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్నూలు జీజీహెచ్‌లో అత్యాధునిక వైద్య సేవలు

### పేదలకు ఉచితంగా క్రిటికల్ కేర్ చికిత్స

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

కర్నూలు, సెప్టెంబర్ 12: (మహి న్యూస్): ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.23.75 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. విజయవాడ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు శనివారం వర్చువల్ విధానంలో ఈ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం PM-ABHIM పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కర్నూలు జిల్లాతో పాటు కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు చికిత్స కోసం వస్తుంటారని తెలిపారు. ఇప్పటికే ఆసుపత్రిలో 200 పడకల క్రిటికల్ కేర్ సదుపాయం ఉన్నప్పటికీ, పెరుగుతున్న అత్యవసర వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా 50 పడకలతో అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆధునిక వైద్య పరికరాలు, సాంకేతిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ విభాగం కర్నూలుతో పాటు పొరుగు ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌కు సమీపంలోనే డయాగ్నస్టిక్ సదుపాయాలు ఉండటంతో రక్త పరీక్షలు, సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి పరీక్షలను త్వరితగతిన నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు.

# రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్



అవసరమైన సందర్భాల్లో అత్యవసర శస్త్రచికిత్సలను కూడా వేగంగా నిర్వహించి రోగుల ప్రాణాలను కాపాడేందుకు ఈ సదుపాయాలు దోహదపడతాయన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఐసీయూ చికిత్సకు ఒక్కో పడకకు రోజుకు సుమారు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఖర్చయ్యే పరిస్థితుల్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హులైన పేదలకు అత్యాధునిక క్రిటికల్ కేర్ వైద్య సేవలు ఉచితంగా అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని గౌరు చరిత తెలిపారు.

### రెండు అత్యవసర ఆపరేషన్ థియేటర్లు

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ PM-ABHIM కింద ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్‌కు సుమారు రూ.23.75 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. ఈ నిధులతో భవన నిర్మాణ పనులతో పాటు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చినట్లు వివరించారు. ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు, అత్యవసర వైద్య చికిత్స అవసరమయ్యే రోగులకు తక్షణ సేవలు అందించేందుకు ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా 50 క్రిటికల్ కేర్ పడకలు అందుబాటులోకి రావడంతో అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌కు అనుసంధానంగా రెండు అత్యవసర ఆపరేషన్ థియేటర్లను అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. డయాగ్నస్టిక్ బ్లాక్‌కు సమీపంలో క్రిటికల్ కేర్ విభాగం ఉండటంతో రక్త పరీక్షలు, సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి పరీక్షలను త్వరితగతిన నిర్వహించవచ్చన్నారు. తద్వారా రోగ నిర్ధారణ, చికిత్సలో జాప్యాన్ని తగ్గించి అత్యవసర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు అత్యవసర, క్రిటికల్ కేర్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుందని నూరుల్ ఖమర్ తెలిపారు. ఆసుపత్రిలో ఇప్పటికే 200 క్రిటికల్ కేర్ పడకలు ఉన్నప్పటికీ రోగుల అవసరాలకు అనుగుణంగా అవి సరిపోని పరిస్థితి ఉందని, అదనంగా 50 పడకలు అందుబాటులోకి రావడం ద్వారా పేద ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ ఇంద్రాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీభాయ్, సీఎస్ఆర్ఎంఓ పద్మజ, జీజీహెచ్ ఏవో సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.





EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001, A.P
PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com